క్లుప్తంగా

ఆగస్టు 1న మున్సిపల్ కార్యాలయాల ముట్టడి

విజయనగరం ఫూల్‌బాగ్: మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని.. 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని.. సమాన పనికి సమాన వేతనం.. రిటైర్మెంట్ బెనిఫిట్స్.. తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఆగస్టు 1న మున్సిపల్ కార్యాలయాలను ముట్టడించనున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఎ. జగన్మోహనరావు తెలిపారు. బుధవారం నగరంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈఎస్‌ఐ, పీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొగ్గు భాస్కరరావు, కృష్ణ, శ్రీను, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణ హోమానికి కేంద్రానిదే బాధ్యత ..

విజయనగరం ఫూల్‌బాగ్: మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. మారణకాండకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు, వి. లక్ష్మి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి. రమణమ్మ, జగన్మోహన్, బి.రమణ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

దాడులు దుర్మార్గం

నెల్లిమర్ల రూరల్: మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై హత్యాచార దాడులు చేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కమిటీ కన్వీనర్ కిల్లంపల్లి రామారావు అన్నారు. బుధవారం స్థానిక విద్యుత్ స్టోర్ కార్యాలయం వద్ద హమాలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, మణిపూర్‌లో ఖనిజ సంపదను దోచుకోవడానికి బీజేపీ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ సహాయంతో మతోన్మాద దాడులకు దిగుతోందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని, వెంటనే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పతివాడ లక్ష్మణరావు, కెల్ల గోవింద, మీసాల లెనిన్ పాల్గొన్నారు.

సంతోషిమాతకు కలశాభిషేకం రేపు

విజయనగరం టౌన్: పట్టణంలోని మయూరీ జంక్షన్ సమీపంలో ఉన్న సంతోషిమాత ఆలయంలో ఈ నెల 28 న అమ్మవారికి సహస్ర కలశాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ తివారీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభిషేకాల కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

31న సినీ సంగీత విభావరి

విజయనగరం టౌన్: ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 31న సుప్రసిద్ధ సినీ గేయ రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి గీతాలపై సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు కళాపీఠం వ్యవస్థాపకుడు ఎమ్.భీష్మారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యుడు, రచయిత, విమర్శకుడు డాక్టర్ డీవీజీ శంకరరావు హాజరుకానున్నారన్నారు. సంగీతాభిమానులందరూ హాజరుకావాలని కోరారు.

క్రమం తప్పకుండా మందులు వాడాలి

విజయనగరం ఫోర్ట్: క్షయ రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎన్. సూర్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం వద్ద 69 మంది రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే సమీపంలో ఉన్న కఫం పరీక్ష కేంద్రానికి వెళ్లి, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధిని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేఆర్‌డీ ప్రసాదరావు, కార్యదర్శి సత్యం పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ మెషీన్ల పంపిణీ

విజయనగరం: ప్రాణాంతక వ్యాధులకు కారణమైన దోమల నియంత్రణకు మందు పిచికారీ చేసే మెషీన్లను ప్రజారోగ్య సిబ్బందికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అందజేశారు. బుధవారం స్థానిక విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ, దోమల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని, వీటి నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు లార్వా దశలో అధికమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రమంలో లార్వా దశలోనే దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. ఇందులో భాగంగా 60 పిచికారీ మెషీన్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటికి 3 వేల దోమతెరలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అలాగే చెరువులు, కుంటలలో నీరు అధికంగా ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు వారానికి ఒకరోజు డ్రై డేగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ ఆర్. శ్రీ రాములనాయుడు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ కార్యదర్శులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారు. బుధవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలపై విభాగాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ సర్వే ఏ విధంగా జరుగుతోంది.. దోమల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేమిటి.. రోజువారీ చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది.. వర్షాలు కురిసిన అనంతరం తీసుకుంటున్న పరిశుభ్రత చర్యలపై పారిశుధ్య పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే ప్రజారోగ్యం విభాగం మెరుగుపడుతుందన్నారు. వ్యాధుల నియంత్రణతో పాటు అవి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పనికిరాని సామాన్లను ఇళ్ల పరిసరాల్లో ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నగర దీపికలు కూడా వ్యాధుల నియంత్రణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. గతంలో కన్నా నగరంలో వరదనీటి ఇబ్బందులు కొంతమేర తగ్గాయని చెప్పారు. గతంలో తేలికపాటి వర్షాలకు కూడా పీడబ్ల్యూడీ మార్కెట్ మునిగిపోయే పరిస్థితి ఉండేదని, దీనివల్ల వ్యాపారులు ఎంతో నష్టం చవిచూసే వారన్నారు. ఆ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రెండేళ్ల కిందట ఆయా ప్రాంతాల్లో కల్వర్టులు, కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఐదు ఉండగా ప్రస్తుతం మరో ఏడు ఆస్పత్రులను ప్రభుత్వం సమకూర్చిందన్నారు. సమావేశంలో మేయరు వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు, ఏఎన్‌ఎంలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


హాజరైన పారిశుధ్య పర్యవేక్షకులు, ఏఎన్‌ఎంలు, సచివాలయ కార్యదర్శులు

సచివాలయాలతో సత్వర సేవలు


సీతారామునిపేటలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- రూ.80 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: అవినీతికి తావులేకుండా ప్రజలకు సత్వర సేవలు అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సీతారామునిపేటలో రూ.40 లక్షలతో సచివాలయం, రూ.17.50 లక్షలతో విలేజ్ క్లినిక్, రూ.21.80 లక్షల నిధులతో నిర్మించిన రైతుభరోసా నూతన భవనాలను ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ, పౌర సేవలు అందించడం జగనన్న పరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు. రైతులకు స్థానికంగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు రైతుభరోసా కేంద్రాలు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా.. స్థానికంగా ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు.

మిగిలిన రాష్ట్రాలు కూడా సుముఖత : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ, సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మిగిలిన రాష్ట్రాలు కూడా సచివాలయ వ్యవస్థ ఏర్పాటుకు సుముఖత చూపుతున్నాయని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి అర్హులందరికీ న్యాయం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు మిరప శాంతికుమారి, సర్పంచ్‌లు రాంబార్కి రామలక్ష్మి, నడుపూరి గౌరి, తహసీల్దార్ కేవీ రమణరాజు, ఎంపీడీఓ గిరిబాల, నేతలు రాంబార్కి రామారావు, మిరప నారాయణ, నడుపూరి పరిశినాయుడు, పిన్నింటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం


పతివాడలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందచేస్తున్న ఎంపీడీఓ రామారావు, పతివాడ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ : సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం చక్కటి వేదిక అని ఎంపీడీఓ జి.రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు అన్నారు. పతివాడ సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 1032 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 99 శాతం మంది ప్రజలకు చేరువయ్యాయన్నారు. మిగిలిన ఒక్క శాతం అర్హులు ఉంటే , వలంటీర్లు జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తిస్తున్నారని చెప్పారు. ప్రజాసమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. జగనన్న సురక్షలో 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. గులివిందలపేటకు రహదారి, డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే అప్పలనాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు ఎన్. సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, ఏపీఓ రత్నమాల, ప్రజాప్రతినిధులు పిన్నింటి నారాయణరావు, ఆకుల పైడిరామ్, పతివాడ రామప్పడు, పతివాడ సూరిబాబు, పతివాడ సత్యం, పాలూరి జగన్నాథం, కల్యాణపు భాస్కరరావు పాల్గొన్నారు.

పతివాడలో మంచినీటి ట్యాంక్ ప్రారంభం

పూసపాటిరేగ: మండలంలోని పతివాడ గ్రామంలో ఐదు లక్షల రుపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంక్‌ను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిషత్ నిధులతో ట్యాంక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఎన్. సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, సర్పంచ్ ఆకుల పైడిరామ్, ప్రజాప్రతినిధులు పిన్నింటి నారాయణరావు, పతివాడ సూరిబాబు, పతివాడ రామప్పడు, పతివాడ సత్యం, బర్రి అప్పలస్వామి, కల్యాణపు భాస్కరరావు, పాలూరి జగన్నాథంతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.


తాగునీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న పతివాడ అప్పలనాయుడు, తదితరులు

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


49వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోలగట్ల

విజయనగరం: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 49వ డివిజన్ 58వ సచివాలయ పరిధిలో గల గాజులరేగ పరిసరాల్లో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. అలాగే స్థానిక సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని మాట ఇచ్చిన జగన్ మోహన్‌రెడ్డి అందుకు తగ్గట్టుగానే నవరత్నాలను అమలు చేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. మాట తప్పని మడమతిప్పని నేతగా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని కొనియాడారు. నగరంలో ఇప్పటికే రహదారులు, చెరువులు, పార్కులను అభివృద్ధి చేసిన ఘనత డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికే దక్కుతుందన్నారు. ప్రధాన జంక్షన్‌లను అభివృద్ధి చేసి నగర అందాలను మరింతగా పెంచారని చెప్పారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్ర స్వామిని మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, పట్టా ఆదిలక్ష్మి, కనుగుల రాజా, తదితరులు పాల్గొన్నారు.


31వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు

31వ డివిజన్‌లో....

నగరంలోని 31 డివిజన్ పద్మావతినగర్ ఆరో లైన్ నుంచి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఎన్ని లక్ష్మణరావు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందించారు. అర్హత ఉండి పథకాలు పందలేని వారి వివరాలను తెలుసుకుని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ మారం బాలబ్రహ్మారెడ్డి, బైక్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం

విజయనగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యమిస్తూ.. సంక్షేమ పాలన సాగిస్తోందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. 24వ డివిజన్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అన్ని విధాలా శరవేగంగా అభివద్ధి చెందుతోందని తెలిపారు. మరోమారు ప్రజలంతా ఆయనకు సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిల్లా రాధాభవానీ, డివిజన్ ఇన్‌చార్జ్ క్రాంతికుమార్, నాయకులు పాండురంగారావు, లీలా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తదితరులు

రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులు

- శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


అభివృద్ధి పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, తదితరులు

విజయనగరం: శంకుస్థాపన మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని 6వ డివిజన్‌లో రూ. 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలో జమ్ము, ప్రశాంతినగర్ ప్రాంతాల్లో రహదారులు, కాలువల నిర్మాణ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి, స్థానిక కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లనాటి సమస్యలను కూడా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నారన్నారు. జమ్ము ప్రాంతంలో చాలా కాలంగా రహదారి సమస్య ఉన్నప్పటికీ పరిష్కారం కాలేదని, ఈ పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రహదారి నిర్మాణానికి చొరవ చూపడం అభినందనీయమన్నారు. తమ డివిజన్ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. శంకుస్థాపనల మాస మహోత్సవాలను నిర్వహిస్తూ ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక సమస్యలను గుర్తించి రూ.20 లక్షలతో కాలువలు, రహదారులను తమ డివిజన్‌లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, చిన్ని కృష్ణుడు, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు


గొర్లిపేట జగనన్న కాలనీలో వృద్ధురాలికి బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, తదితరులు

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో అవినీతికి తావు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సీతారామునిపేట, గొర్లిపేట, జగ్గరాజుపేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబుతో కలిసి జోరువానలో ఎమ్మెల్యే బడ్డుకొండ ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారుల సమక్షంలో నేరుగా లబ్ధిదారులతో మాట్లాడుతూ, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు లబ్ధిదారులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అవినీతిరహిత పాలన అందిస్తున్నారన్నారు.

ప్రతి కుటుంబానికీ లబ్ధి : ఎమ్మెల్సీ పెనుమత్స

ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందన్నారు. సీఎం జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి నవరత్నాల పథకాలను రూపొందించారని, వాటిని శతశాతం అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, రైల్వే బోర్డు మెంబర్ అంబళ్ల శ్రీరాములనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు మిరప శాంతికుమారి, సర్పంచ్‌లు రాంబార్కి రామలక్ష్మి, నడుపూరి గౌరి, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ధీర ఫౌండేషన్ సహాయం


బాధిత కుటుంబాలకు గృహ నిర్మాణసామగ్రిని అందజేస్తున్న మాజీ ఎంపీ ఝాన్సీలక్ష్మి

చీపురుపల్లిరూరల్(గరివిడి): చీపురుపల్లి పట్టణంలోని రుంకానవీధిలో ఏప్రిల్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నాలుగు కుటుంబాలకు ఇళ్ల నిర్మా ణాని కి ధీర ఫౌండేషన్ సహాయం అందించింది. బాధితులు రుంకాన కళావతి, రుంకాన అన్నపూర్ణ, రుంకాన బంగారమ్మ, జమ్ము నారాయణమ్మ కుటుంబాలకు రూ.160 లక్షల విలువైన గుమ్మాలు,కిటికీలు, తలుపులు, విద్యుదీకరణ సామగ్రిని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ భార్య మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి గరివిడి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించిన రోజే ధీర ఫౌండేషన్ తరపున ఒక్కో కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5 వేలు, నిత్యావసర సరుకులు, వంటపాత్రలు, దుస్తులు అందజేశామని తెలిపారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మండల ప్రజాప్రతినిధులు బాధితులకు సహాయం అందజేశారని గుర్తు చేశారు. బాధితులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేసిందని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు 100 బస్తాల సిమెంట్‌ను మంత్రి బొత్స సత్యనారాయణ సహకారంతో అందిస్తామని ఎంపీ చెప్పారు.జిల్లాలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా ధీరా ఫౌండేషన్ తన వంతు సహాయ సహకారం అందిస్తుందని చెప్పారు. చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ఇప్పిలి తిరుమల, గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు పాల్గొన్నారు.

కృష్ణ మాస్టారు ఆశయ సాధనకు కృషి చేస్తాం..

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి


కృష్ణ మాస్టారు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి, కుటుంబ సభ్యులు

తెర్లాం: ఉద్దవోలు గ్రామానికి చెందిన దివంగత ఉపాధ్యాయుడు, మాజీ సర్పంచ్ ఏగిరెడ్డి కృష్ణ మాస్టార్ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కలలు కన్నారని, ఆయన కలలను, ఆశయాల సాధనకు తమవంతు కృషిచేస్తామని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. ఈ నెల 15న మోటార్ సైకిల్‌పై తెర్లాం మండలం కాలంరాజుపేట యూపీ స్కూల్‌కు వెళ్తుండగా రాజాం మండలం కొత్తపేట వద్ద హత్యకు గురైన విషయం విధితమే. కృష్ణ మాస్టారు పెద్దకర్మ, సంతాపసభను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబగి పాల్గొని మాస్టారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామాభివృద్ధికి మాస్టారు చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబానికి, గ్రామస్తులను అండగా ఉంటామని, మాస్టారును హత్య చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కాపుకార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రమణ రాజు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.వేణుగోపాలనాయుడు, ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు, తెర్లాం, మెరకముడిదాం ఎంపీపీలు ఎస్.ఉమాలక్ష్మి, టి.వేణుగోపాలనాయుడు, మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ, జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు, మండల రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పి.లక్ష్మణరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.